ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
WWW.VAARTHA.COM




: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
19-08-2025,మంగళవారం

## ఘాట్ రోడ్లలోనూ ఫ్రీ బస్



**విజయవాడ, ఆగస్టు19:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం స్త్రీశక్తి అమలుపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకాన్ని మరింత సులభతరం చేసేందుకు కొన్ని ముఖ్యమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, ఉచిత బస్సు ప్రయాణానికి ఆధార్ కార్డు ఫోటో కాపీలతో పాటు సాఫ్ట్ కాపీని కూడా అనుమతించాలని ఆయన సూచించారు. ఘాట్ రోడ్లలోనూ పథకం అమలు మహిళలకు ఈ పథకం మరింత అందుబాటులోకి రావాలని భావించిన సీఎం, ఘాట్ రోడ్లలో కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని అధికారులకు సూచించారు. తిరుపతి, శ్రీశైలం వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే మహిళలకు ఇది ఎంతో ఉపకరిస్తుంది. ఈ నిర్ణయంతో ఆధ్యాత్మిక ప్రయాణాలు చేసే మహిళలకు ఆర్థికభారం తగ్గుతుంది. పథకం విజయవంతం: రూ.7 కోట్లు ఆదా అధికారులు సీఎంకు ఇచ్చిన నివేదిక ప్రకారం, ఈ పథకం ప్రారంభమైన మొదటి రోజే (సోమవారం)18 లక్షల మందికి పైగా మహిళలు ఉచితంగా ప్రయాణించారు. దీని ద్వారా వారికి మొత్తం రూ.7 కోట్లకు పైగా ఆదా అయింది. ఇది పథకం యొక్క గొప్ప విజయాన్ని సూచిస్తుంది. స్త్రీశక్తి పథకం మహిళల ఆర్థిక భద్రతకు, స్వాతంత్ర్యానికి ఎంతగానో దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ పథకం మహిళా సాధికారతకు ఒక ముఖ్యమైన అడుగు అని సీఎం పేర్కొన్నారు.

# మిస్ యూనివర్స్ ఇండియా 2025 విజేతగా మణిక విశ్వకర్మ







**జైపూర్, ఆగస్టు19:** ప్రతిష్టాత్మకమైన మిస్ యూనివర్స్ ఇండియా 2025 పోటీల గ్రాండ్‌ఫైనల్ సోమవారం రాత్రి జైపూర్‌లో అట్టహాసంగా జరిగింది. ఈ కిరీటం రాజస్థాన్ కు చెందిన మణిక విశ్వకర్మ విజేతగా నిలిచారు. గత ఏడాది టైటిల్ గెలుచుకున్న రియాసింఘా స్వయంగా ఆమెకు కిరీటం తొడిగారు. ఈ విజయంతో మణిక రాబోయే నవంబర్‌లో థాయ్‌లాండ్‌లో జరగనున్న 74వ మిస్ యూనివర్స్ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇతర విజేతలు ఈపోటీలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన తాన్యా శర్మ ఫస్ట్ రన్నరప్‌గా నిలవగా, హర్యానాకు చెందిన మెహక్ ధింగ్రా సెకండ్ రన్నరప్ టైటిల్ అందుకున్నారు. అదేవిధంగా, అమిషి కౌశిక్ థర్డ్ రన్నరప్‌గా నిలిచారు. బహుముఖ ప్రజ్ఞాశాలి మణిక రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్లో జన్మించిన మణిక ప్రస్తుతం ఢిల్లీలోనివ సిస్తున్నారు. పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్‌లో తుది సంవత్సరం చదువుతున్న ఆమె విద్యారంగంలోనే కాకుండా కళారంగంలోనూ ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. శాస్త్రీయ నృత్యంలో శిక్షణ పొందిన ఆమె పెయింటింగ్ లోనూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. లలిత కళా అకాడమీ, జేజే స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి గౌరవాలు అందుకోవడం ఆమె ప్రతిభకు నిదర్శనం. అంతర్జాతీయ వేదికపై అనుభవంవిదేశాంగ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన బిమ్‌స్టెక్ సెవోకాన్ కార్యక్రమంలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం మణికకు ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చి పెట్టింది. అంతర్జాతీయ వేదికలపై ఆత్మవిశ్వాసంతో నిలబడగలిగే శక్తిని ఆ అనుభవం ఆమెకు >>2




## కరెంటు షాక్ తగిలి ఇద్దరు యువకులు మృతి

**హైదరాబాద్, ఆగస్టు19:** హైదరాబాద్ నగరంలో వరుసగా విషాద ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా బండ్లగూడ ప్రాంతంలో వినాయక విగ్రహాన్ని తరలించే సమయంలో కరెంటు షాక్‌తగిలి ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. హైటెన్షన్ వైర్లను తాకిన విగ్రహం వివరాల ప్రకారం, కొందరు యువకులు భారీ వినాయకుడి విగ్రహాన్ని ట్రాక్టర్ పై ఎక్కించి మండపానికి తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్‌పై ఉన్న విగ్రహం పొరపాటున హైటెన్షన్ విద్యుత్ వైర్లను తాకడంతో ఘోర ప్రమాదం జరిగింది. మృతులు, గాయపడిన వారి వివరాలు ఈ విద్యుదాఘాతానికి గురై టోని (21), వికాస (20)అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, అఖిల్ అనే మరో యువకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రస్తుతం అతను ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. ప్రమాద తీవ్రత ఘటన సమయంలో ట్రాక్టర్ టైర్లు మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమయ్యాయి. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టి, క్రేన్ సహాయంతో విగ్రహాన్ని తొలగించారు. >>2

## ఇంటింటికీ ఇంటర్నెట్.. ప్రణాళిక రూపొందించాలన్న సీఎం రేవంత్





**హైదరాబాద్, ఆగస్టు19:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఫైబర్ ప్రాజెక్టుపై అధికారులతో ఒక ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ ప్రాజెక్టు పనుల తీరు, ప్రస్తుత స్థితిగతులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన పనులపై ఒక సమగ్ర నివేదికను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేయనుంది. ప్రాజెక్టు వ్యయం, నిధులపై నివేదికముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీఫైబర్ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని ఆర్థిక అంశాలపై స్పష్టత కోరారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు కోసం ఎంత వ్యయం జరిగింది, పనులు పూర్తి కావడానికి ఇంకా ఎంత నిధులు అవసరం అనే వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు. నిధుల వినియోగంపై పారదర్శకత ఉండాలని, ప్రజల సొమ్ము సక్రమంగా వినియోగపడాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. ఇంటర్నెట్ కనెక్టివిటీకి కార్యాచరణ ప్రణాళిక రాష్ట్రంలోని ప్రతి పల్లెకు, ప్రతి ఇంటికి నాణ్యమైన ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించేందుకు పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. టీ ఫైబర్ ప్రాజెక్టును వేగవంతం చేసి, గ్రామీణ ప్రాంతాలకు కూడా డిజిటల్ సేవలు అందించేలా చూడాలని సూచించారు. ఇది విద్య, వైద్యం, వ్యాపార రంగాల్లో గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని సీఎం అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణను డిజిటల్ రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు.



## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఆగస్టు19:** ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో విపక్షాల ఇండియా కూటమి ఊహించని నిర్ణయం తీసుకుంది. ఎవరికీ ఊహించని విధంగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణకు చెందిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ని తమ అభ్యర్థిగా ఈరోజు అధికారికంగా ప్రకటించింది. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నికల రంగం మరింత ఉత్కంఠభరితంగా మారింది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి: న్యాయరంగంలో విశిష్ట అనుభవం జస్టిస్ సుదర్శన్ రెడ్డి 2007 నుంచి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందించారు. ఆ తర్వాత ఆయన గోవా లోకాయుక్తగా కూడా కీలక బాధ్యతలు నిర్వహించారు. న్యాయ వ్యవస్థలో ఆయనకున్న అనుభవం, కఠినమైన నిష్పక్షపాత తీర్పులు ఆయనను ప్రత్యేకంగా నిలిపాయి. తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా, ఆకుల మైలారం గ్రామం ఆయన స్వస్థలం. తెలుగు రాష్ట్రాల నుండి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా న్యాయరంగానికి చెందిన వ్యక్తి రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అధికార పక్షానికి ఎదురు నిలిచిన ప్రతిపక్షాలు ఇప్పటికే అధికార ఎన్డీయే కూటమి తమఅభ్యర్థిగా తమిళనాడుకు చెందిన సీపీరాధాకృష్ణన్ పేరునుప్రకటించింది. దీనికి ప్రతిస్పందనగా ఇండియా కూటమి కూడా దక్షిణాది నుంచే బలమైన అభ్యర్థిని ఎంపిక చేయాలని >>2

## తెలంగాణ ఎక్సైజ్ శాఖలో బదలీల కోసం 2 వేల మంది ఎదురు చూపులు



**హైదరాబాద్, ఆగస్టు19:** భార్యా భర్తలిద్దరూ ఎక్సైజ్ శాఖలో ఉన్నతస్థాయి. ఉద్యోగులే. కంటి చూపులేని తల్లి. ఐదేండ్లలోపు ఇదరు చిన్నారులు. కొన్నేండ్లుగా ఉద్యోగ విధుల్లో చెరోచోట ఉనెట్టుకొస్తూ ఉన్నారు. ఇప్పుడు వారికీ అనారోగ్య సమస్యలు తోడయ్యాయి. భార్య, భర్త శాఖ అయినా స్పౌజ్ క్యాట గిరిలో బదిలీకి దరబలస్తు చేసుకున్నాల శాఖ పట్టించుకునే దిక్కులేదు. భార్యాభర్థలు వేర్వేరుగా విధుల్లో ఉన్నాదువు మనస్థాపంతో ఒకానొక దశలో ఆ ఉద్యోగి ఆత్మహత్యకు యత్నించడాన్ని చూసి ఆకుటుంబం మొత్తం తల్లడిల్లిపోయింది. ఇదీ ఎక్సైజ్ శాఖలో ఓ ఇద్దరి వ్యథ.. ఇలాంటి వారు 2,000 మంది వరకూ ఉన్నారు. బదిలీల కోసం వేయికండ్లతో ఎదురు చూస్తూఉన్నారు. మంత్రి ఆదేశాలు ఇచ్చినా, సంబంధిత అధికారులు బదిలీలు చేపట్టకపోవడంతో ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నాయి. ఈశాఖలో పనిచేసే వివాహితలైన మహిళా కానిస్టేటుకు ఎండ్లతరబడి తమ కుటుంబాలకు దూరంగానే ఉంటున్నారు. ఈ శాఖలో గడిచిన 8 సంవత్సరాలుగా కానిస్టేబుళ్లకు బదిలీ లేలేవు. ఎక్సైజ్‌శాఖలో బదిలీలు త్వరితగతిన పవిట్టాలకుతో శాఖమంత్రి జూపల్లి కృయ్యలను నాలుగైదుసార్లు ఆదికారులను హెచ్చరించారు. ఆయన కిందిస్థాయి అందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేశారు. 2017లో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన జీవోనంబర్ 143 ప్రకారం బదిలీలకు రంగం సిద్ధమైంది. దీంతో నాలుగు రోజుల్లోనే ఎక్సైజ్ శాఖలో బదిలీలు అంటూ మంత్రి ప్రచారం కూడా చేసున్నారు. అయితే ఇది జరిగి రెండు నెలలైనా అందుకు సంబంధించి ప్రక్రియ ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నచందంగా మారింది. ఇందుకు సంబంధించిన ప్రక్రియపై ఆరాతీయగా అసలు 143 డియాక్టివేట్ అయిందని తేలింది. మళ్లీ పెద్దలను ప్రక్రియచే పడితేనే ఆజీవో ప్రకారం బదిలీలు అవుతాయి. ఆదిశగా ఏర్పాట్లు చేయాలిస్న అధికారుల తీవ్ర నిరక్ష్యంతోనే మనగుడలో లేని జీవో 143 ప్రకారం బదిలీల ప్రక్రియ చేపట్ట డంపై ఏక్సైజ్ అధికారులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని శాఖల ఉద్యోగులు పదోన్నతులు, బదిలీలతో సంతోషంగా ఉంటే ఎక్సైజ్ శాఖలోని ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలు లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని బిసి పొలిటికల్ జెవెసి రాష్ట్ర చైర్మన్ రాచాల >>2

## హైదరాబాద్లో దంచికొడుతున్న వర్షం



**హైదరాబాద్, ఆగస్టు19:** హైదరాబాద్ నగరంలో గతరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం దంచికొడుతోంది. రాత్రి 10 గంటల సమయంలో మొదలైన వర్షం అర్ధరాత్రి కాస్త తగ్గుముఖం పట్టినా, తెల్లవారుజామున మళ్లీ తీవ్రతపెరిగింది. ఈ ఆకస్మిక, భారీ వర్షం కారణంగా నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో ఉదయం వేళ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. రోడ్లపై భారీగా నిలిచిన వర్షపు నీరునిరంతరంగా కురుస్తున్న వర్షం వల్ల నగరంలోనిపలు రోడ్లపై భారీగా నీరు నిలిచిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. టూవీలర్స్ నడుపుతున్న వారికి మరింత ఇబ్బంది కలిగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి కూడా చేరినట్లుని వేదికలుచెబుతున్నాయి. ఈపరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి నగరపాలక సంస్థ అధికారులు >>2

## విశాఖ స్టీల్ ను ప్రైవేటీకరిస్తే చంద్రబాబును క్షమించరు

**విజయవాడ, ఆగస్టు 19:**విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించేయత్నాలు వేగవంతమయ్యాయని, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ జరిగితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును తెలుగుజాతి క్షమించదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు కె.రామకృష్ణ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఆంధ్రుల హక్కుగా పోరాడి సాదించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించేందుకు కేంద్రం వేగంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగా యాజమాన్యం ఇప్పటికే 3000 మంది కాంట్రాక్టు కార్మికులను నిర్ధాక్షిణ్యంగా తొలగించింది. 1140 మంది పర్మినెంట్ ఉద్యోగులను విఆర్ఎస్ ఇచ్చి ఇంటికి పంపింది. ఇప్పుడు మరో 1017 మంది పర్మినెంట్ ఉద్యోగులను పంపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోందన్నారు. అంతేకాకుండా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి సంబంధించిన టిపిపిఎస్ ఎంఎస్ 1,2,3, ఎంఎంఎస్ఎం, ఎస్బిఎం, డబ్ల్యూ ఆర్ఎం 1,2,6, మాదారం మైన్స్, రోల్ షాప్ అండ్ రిపేర్ షాప్1,2,8, సిఎంఎస్, ఫౌండ్రీ, ఎస్టిఎం, ఈఎన్ఎండి >>2

## సూరత్‌లో కోట్ల విలువైన వజ్రాల చోరీ

**సూరత్, ఆగస్టు19:**గుజరాత్ రాష్ట్రంలో వజ్రాల నగరంగా పేరుగాంచిన సూరత్ ఇప్పుడు భారీ చోరీతో వార్తల్లో నిలిచింది. ప్రముఖ డైమండ్ కంపెనీలో కోట్ల విలువైన వజ్రాలు చోరీకి గురయ్యాయి. ఈ దొంగతనం డీకే అండ్ సన్స్ కంపెనీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యాలయం కపోద్రా ప్రాంతంలోని పాలిషింగ్ యూనిట్‌గా పనిచేస్తోంది. అగస్టు 15నుంచి17 వరకు జరిగిన ఈ ఘటనలో దుండగులు సుమారు రూ.25 కోట్ల విలువైన వజ్రాలను అపహరించినట్టు సమాచారం. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, ఆ సమయంలో కంపెనీకి సెలవులు ఉన్నాయి. మూడు రోజులపాటు కార్యాలయం మూసివేయబడిన నేపథ్యంలో దుండగులు చోరీకు సిద్ధమయ్యారు. ముందుగా భవనంలోని కింది అంతస్తు తలుపు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అనంతరం నేరుగా మూడో అంతస్తుకు చేరుకున్నారు. గ్యాస్ కట్టర్‌తో సేఫ్ ధ్వంసం మూడో అంతస్తులో ఉన్న మెటల్ సేఫ్‌ను గ్యాస్ కట్టర్‌తో తెరిచి అందులోని వజ్రాలను అపహరించారు. దీనికి ముందు ప్లాన్ చేసుకున్నట్టు నిపుణులు అంచనా వేస్తున్నారు. చోరీ జరిగిన సమయంలో సీసీటీవీ కెమెరాలు ధ్వంసమైనవిగా ఉన్నాయని పోలీసులు గుర్తించారు. ఇది దర్యాప్తును మరింత క్లిష్టం చేస్తోంది. కెమెరాలు ఎందుకు పనిచేయలేదో తెలుసుకోవడం ఇప్పుడు కీలకం. ఇది నిందితుల ప్రణాళికలో భాగమేనా అన్నదానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆగస్టు 18న కార్యాలయానికి వచ్చిన కంపెనీ యజమాని ఈ ఘటనను గమనించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వజ్రాలు కనబడకపోవడంతో ఆయన ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. వెంటనే సిబ్బందితో మాట్లాడి పోలీసులను సంప్రదించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ముద్దు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అలోక్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, నిందితులను పట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ భారీ చోరీ నేపథ్యంలో సూరత్ నగర భద్రతపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వజ్రాల కేంద్రంగా పేరున్న ఈ నగరంలో ఇలాంటి సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. పోలీసులు ప్రస్తుతం స్పెషల్ టాస్క్ ఫోర్సు ను రంగంలోకి దించారు. దగ్గరలో ఉన్న సీసీటీవీ ఫుటేజీలు, ట్రాఫిక్ కెమెరాలు కూడా పరిశీలిస్తున్నారు.



## మిస్ యూనివర్స్ ఇండియా

>> ఇచ్చింది.సామాజిక కార్యక్రమాల పట్ల నిబద్ధతమణిక కేవలం కళలు, విద్యలకే పరిమితం కాకుండా సామాజిక అంశాలపై కూడా దృష్టి సారిస్తున్నారు.న్యూరోనోవా" అనే సంస్థను స్థాపించి, న్యూరోడైవర్జెన్స్‌పై అవగాహన పెంపొందించడానికి కృషి చేస్తున్నారు.ఏడీహెచ్‌డీ వంటి సమస్యలను లోపాలుగా కాకుండా ప్రత్యేకమైన మేధోశక్తులుగా చూడాలని ఆమె తన ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు.విజయానంతరం స్పందనవిజయం అనంతరం మణిక మాట్లాడుతూ-నా ప్రయాణం నా స్వస్థలం గంగానగర్ నుంచి మొదలైంది.ఢిల్లీ వచ్చి ఈ పోటీ కోసం కష్టపడ్డాను. ప్రతి ఒక్కరిని నమ్మకం,ధైర్యం ముందుకు నడిపిస్తాయి.నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు.ఈ పోటీలు కేవలం అందాల వేదికలు కాదు, అవి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే పాఠశాలలాంటివి" అని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఎక్సైజ్ శాఖలో బదిలీల కోసం 2 వేల మంది ఎదురు చూపులు

>> యుగంధర్ గౌడ్ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు.డిపిసి గడువు ఈ నెల 31వ తేదీతో ముగుస్తుందని,ఈలోగా పదోన్నతులు,బదిలీలు చేయకపోతే మళ్ళీ ఒక ఏడాది పడుతుందని, మూడు డిపార్ట్మెంట్లు వెరిఫై చేసి నెల రోజులు గడిచినప్పటికీ మంత్రి ఓఎస్డీ అడ్డుపడు తున్నారని ఆయన ఆరోపించారు.8 సంవత్సరాలుగా బదిలీలు జరగకపోవడంతో ఎక్సైజ్ కానిస్టేబుల్స్ తీవ్ర మనోవేదనకు గురవు తున్నారన్నారు.

## ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

>> నిర్ణయించుకుంది.ఆ క్రమంలోనే జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును అనూహ్యంగా ప్రకటించింది.దీంతో ఇప్పుడు పోటీ న్యాయవేత్త సుదర్శన్ రెడ్డి మరియు సీపీ రాధాకృష్ణన్ మధ్య ఆసక్తికరంగా మారింది.వ్యూహాత్మకంగా తీసుకున్న నిర్ణయం విపక్షం ఈ ఎంపిక ద్వారా వారు కేవలం ఎన్నికల్లో పోటీ ఇవ్వడమే కాకుండా,వ్యూహాత్మకంగా వ్యవహరించారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.న్యాయరంగంలో పేరుప్రఖ్యాతులు ఉన్న వ్యక్తిని బరిలోకి దింపడం ద్వారా ఇండియా కూటమి ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేసినట్టు రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

## కరెంటు షాక్ తగిలి ఇద్దరు యువకులు మృతి

>> ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.రామంతాపూర్ ఘటనతో పోలిక ఈ ప్రమాదం,రెండు రోజుల క్రితం జరిగిన రామంతాపూర్ గోఖలే నగర్ ఘటనను గుర్తుచేసింది.అక్కడ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన రథయాత్రలో రథం విద్యుత్ తీగలను తాకడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయి,మరో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు.వరుస ఘటనలపై ఆందోళన ఇలాంటి సంఘటనలు వరుసగా జరుగుతుండటంతో నగర ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.ముఖ్యంగా పండుగ సందర్భాల్లో విగ్రహాలు,రథయాత్రలు, భారీ వాహనాల తరలింపుల్లో సురక్షా చర్యల లోపం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## హైదరాబాద్లో దంచికొడుతున్న వర్షం

>> చర్యలు తీసుకుంటున్నారు.వరద నీరు నిలిచి ఉన్న ప్రాంతాల్లో సహాయక బృందాలను రంగంలోకి దింపారు.ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ భారత వాతావరణ శాఖ హైదరాబాద్ నగరానికి ఈ రోజు విస్తారంగా వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.దీనికి సంబంధించి ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని,సురక్షితంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే రకమైన వాతావరణం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

## విశాఖ స్టీల్ ను ప్రైవేటీకరిస్తే చంద్రబాబును క్షమించరు

>> బ్లాస్ట్ ఫర్నేస్1,2,3 వంటి ఒకేసారి 32 విభాగాలను ప్రైవేట్ వారికి అప్పచెప్పేందుకు ఉక్కు మేనేజ్మెంట్ టెండర్స్ రిలీజ్ చేసింది.సెప్టెంబర్ 10వ తేదిన టెండర్లు ఖరారు చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు యాజమాన్యం సిద్ధమైందన్నారు.దీనిని బట్టి కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం రెండు కుమ్మక్కై అంచెలంచెలుగా విశాఖ ఉక్కును ప్రైవేటీకరించేందుకు పావులు వేగంగా కదుపుతున్నాయని గోచరిస్తున్నది.మరోవైపు రాష్ట్రానికి చెందిన ఎంపిలు కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని కలిసి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ గురించి ప్రస్తావించకుండా, అనకాపల్లిలో ఏర్పాటు చేస్తున్న మిట్టల్ స్టీలకు క్యాప్టివ్ మైన్స్ కేటాయించాలని, అనుమతులివ్వాలని కోరడం సిగ్గుచేటు విషయం అన్నారు. ప్రభుత్వరంగాన్ని కాదని, మిట్టల్కు సేవ చేసేందుకు ఎంపిలు ఉద్యుక్తులవ్వడం దుర్మార్గమన్నారు.ఎంపిలు ఇదే పద్ధతుల్లో వ్యవహరిస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోవడం ఖాయమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ అవకాశాలిస్తే తెలుగు జాతి క్షమించదన్నారు. చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరిస్తున్నామన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు స్పందించి విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని కాపాడేందుకు ముందుకు రావాలని, తక్షణం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి పూనుకోవాలని డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు.

# భక్తుల భద్రతే ధ్యేయంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు




**తిరుమల, ఆగస్టు19:**అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తుల భద్రతే ధ్యేయంగా ప్రణాళికలు రూపొందించి సమన్వయంతో వ్యవహరించాలని టిటిడి జె. శ్యామలరావు సూచిం చారు.బ్రహ్మోత్సవాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు తిరుమలకు వచ్చే భక్తుల రద్దీ,వాహనాల రాకపోకలు అంచనా వేసేందుకు సాంకేతిక సాయం తీసుకోవాలని నిర్ణయించారు. వీలైనంత వరకు బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులను తిరుమలకు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భక్తుల భద్రత, రద్దీ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.సెప్టెంబర్ 24వతేదీ బుధవారం నుండి అక్టోబర్ 2వతేదీ గురువారం వరకు తిరుమలలో నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తుల రద్దీ నియంత్రణ, మాఢవీధుల్లో వాహనసేవల వీక్షణకు గ్యాలరీల్లో సౌకర్యాలు,అదనపు సిబ్బంది నియామకం తదితర అంశాలపై సోమవారం సాయంత్రం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి,తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్,ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు,టిటిడి జెఇఒ వీరబ్రహ్మం,టిటిడి సివిఎస్ కెవి మురళీకృష్ణ, ఎస్ఎవిసిఎఒ బాలాజీ,సిఇ సత్యనారాయణ, ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం జగదీశ్,సిపిఆర్ ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ శ్యామల రావు సమీక్షా సమావేశం నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వడ్డీకాసుల వేంకటే శ్వరస్వామికి ఈ ఏడాది సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తు న్నామన్నారు. సెప్టెంబర్ 24 నుండి మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తుల దర్శనాలకే అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో ఆలయంలోపల,గ్యాలరీల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భద్రత పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా,వాహనాల పార్కింగ్కు అసౌకర్యం కలగకుండా జిల్లా పోలీసులతో సమన్వయంతో ఏర్పాట్లు, ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇఒ ఆదేశించారు.అలిపిరి వద్ద ద్విచక్రవాహనాలు, నాలుగుచక్రాల వాహనాలు రాకపోకలు అంచనాకు,పార్కిం ప్రాంతాలు,ఎక్కువగా వాహనాలు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తాము ఇఒ తెలిపారు.నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వుండేలా భక్తులను ఆకట్టుకునేలా శ్రీవారి ఆలయం, తిరుమలలోని ముఖ్యకూడళ్లను సర్వాంగసుందరంగా అలంకరిస్తామన్నారు.తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు టిటిడి ఏర్పాట్లు ఆలయ కైంకర్యాలు,వాహనసేవలు,ఇంజనీరింగ్ పనులు, గృహాలు,కల్యాణకట్ట,అన్నప్రసాదం,పారిశుధ్యం,ఉద్యానవా విభాగం అలంకరణలు,శ్రీవారిసేవకుల సేవలు,మే ఐ హెల్ప్ కేంద్రాలు,మీడియా,సామాజిక మాధ్యమాల ప్రచారం,సాంసతిక కార్యక్రమాలు,టిటిడి, ఏపిఎస్ ఆర్టీసి రవాణా సదుపాయాలు తదితర వాటిపై సమగ్రంగా చర్చించి ప్రణాళికలు రూపొందించాడా ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్ 24వ నుండి జడి సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో తొలిరోజు 24వతేదీ రాష్ట్ర ముఖ్యమం నారాచంద్రబాబునాయుడు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రలు సమర్పిస్తారని టిటిడి ఇఒ శ్యామలరావు తెలిపారు. అదేరో సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9గంటలకు పెద్దశేషవాహను ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో ఆశేషసంఖ్యలో విచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని, అన్ని విభాగా సమన్వయంతో సేవలందించాలని ఆదేశించారు అంగరంగవైబవంగా, విజయవంతంగా ఈ ఏడాది బ్రహ్మోత్సవా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

# తెలంగాణలో నేడు భారీ వర్షాలు..



**హైదరాబాద్, ఆగస్టు19:**తెలంగాణ రాష్ట్రంలో గత పదిరోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ఈ వానలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రోడ్లపై నీరు నిల్వ ఉండడం, చెరువులు, వాగులు పొంగిపొర్లడం,లోతట్టు ప్రాంతాలు జలమయమవ్వడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సాధారణ జనజీవనం దాదాపు స్తంభించిపోయే స్థితికి చేరుకుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం మరోసారి రాష్ట్ర ప్రజలకు రెయిన్ అలర్ట్ జారీ చేసింది.అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, రానున్న మూడు రోజుల పాటు తెలంగాణలో మోస్తరు నుంచి భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉత్తర, తూర్పు జిల్లాలలో వర్షాలు మరింతగా కురుస్తాయని హెచ్చరించారు.మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈ వర్షాలకు ప్రధాన కారణమని తెలిపారు. ఈ అల్పపీడనం ఇవాళ మధ్యాహ్నం నాటికి మరింత బలపడి వాయుగుండంగా మారి, దక్షిణ ఒడిశా-ఆంధ్రప్రదేశ్ మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేస్తోంది.వర్షాల కారణంగా ఇప్పటికే అనేక జిల్లాలలో నష్టాలుసంభవించాయి.వరి,పత్తి,మిర్చి వంటి పంటలు నీటమునిగాయి.రైతులు ఆందోళన చెందుతున్నారు. రహదారులు దెబ్బతినడంతో రవాణా అంతరాయం ఏర్పడింది.పల్లెటూర్లలో విద్యుత్ సరఫరా కూడా స్తంభించింది. నగరాల్లో అయితే రోడ్లపై గుంటలు ఏర్పడి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలు పెరిగాయి. వర్షపు నీరు గృహాలలోకి చేరడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలు నేడు భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. నల్గొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు.ఈ మూడు రోజుల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం సూచించింది.గత రాత్రి నుంచి హైదరాబాద్ నగరంలో వర్షం దంచికొడుతోంది గడిచిన 24 గంటల్లో సిద్దిపేట జిల్లా గౌరారంలో అత్యధికంగా 23.6 సెం.మీ., మెదక్ జిల్లా అల్లాదుర్గ్‌లో 22 సెం.మీ. వర్షపాతం నమోదైందని టీజీడీపీఎస్ (తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ) పేర్కొంది. జగిత్యాల, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయని పేర్కొన్నారు. కాగా, గత రాత్రి నుంచి హైదరాబాద్ నగరంలో వర్షం దంచికొడుతోంది. తెల్లవార్లు కురిసిన వర్షంతో నగర రహదారులు జలమయమయ్యాయి. రంగంలోకి దిగిన జీహెచ్ఎంసీ అధికారులు ఎక్కడిక్కడ వరద నివారణ చర్యలు చేపట్టారు. నేడు కూడా వర్షం కురిసే అవకాశం ఉన్నందున జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వర్షం కురిసే సమయంలో అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచించారు.

# ఎరువుల పంపిణిలో సమస్యలు రానివ్వొద్దు



**విజయవాడ, ఆగస్టు19:** ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వ కుండా,ప్రణాళిక బద్ధంగా జరిగేటట్లుగా సరైన చర్యలు తీసుకోవాలని,రైతుల కు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యవసాయ అధికారులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు అదేశించారు.రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఎరువుల పంపిణీ సజావుగా సాగుతున్నాకూడా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలుసుకున్న మంత్రి విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీ రావు, మార్క్ ఫెడ్ ఎండీ మనజీర్ జిలాని సామున్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్కు రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులు మొత్తం 16.73 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ఉందని, వాటిలో యూరియా 6.22 లక్షల మెట్రిక్టన్నులు,డిఎపి 2.60 లక్షల మెట్రిక్ టన్నులు,ఎంఒపి 0.70 లక్షల మెట్రిక్ టన్నులు,యస్పొప్పి 0.94 లక్షల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ లు6.30లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉందని కమిషనర్ ఢిల్లీరావు మంత్రికి వివరించారు. కేంద్రం నుండి ఆగస్ట్ నెలకు సంబంధించి రావల్సిన ఎరువులు రాష్ట్రానికి సరైన సమయంలో అందలేదని దాంతో కొంత ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు.రాష్ట్రంలో రైతులకు ఎరువుల సరఫరారాష్ట్రానికి ఇప్పటివరకు 10.39 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చాయని, ప్రారంభనిల్వలు 7.13 లక్షల మెట్రిక్ టన్నులతో కలిపి మొత్తం 17.53 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను రాష్ట్రంలోని రైతులకు అందుబాటులో ఉంచామని, 10.96 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రైతులకు అందచేశామని, 6.56 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంస్థలు, ప్రైవేటు వ్యాపారుల వద్ద అందుబాటులో ఉన్నాయని మంత్రికి అధికారులు తెలిపారు.మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులను రైతులకు సకాలంలో అందచేశాం, అయినా కూడా పలు ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇది పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన ఎరువులు ఆర్ ఎఫ్ సీ రామగుండం నుండి 19,000 మెట్రిక్ టన్నులు, కాకినాడ పోర్ట్ కు రావాల్సిన ఎరువులు కనీసం 30,000 మెట్రిక్ టన్నులు,గంగవరం పోర్టుకు రావాల్సిన 18,500 మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రంతో మాట్లాడి రాష్ట్రానికి వచ్చేలా చర్యలు చేపడతామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. యూరియా కొరత కావాలని సృష్టిస్తే ఎవరిని ఉపేక్షించమని, రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

## హత్యకు గురైన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన మాధవరం కృష్ణారావు



**హైదరాబాద్, ఆగస్టు19:**కూకట్‌పల్లి లో హత్యకు గురైన చిన్నారి కుటుంబాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి,దోషులకు కఠినమైన శిక్షలు తప్పనిసరిగా విధించాలన్నారు.చిన్నారి ప్రాణం బలిగొన్న ఈ దారుణ ఘటనపై ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేస్తూ,నగరంలో శాంతిభద్రతలు పూర్తిగా కరువైపోయాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ-నగరం నడిబొడ్డున ఇలా దారుణమైన హత్యలు జరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? ప్రజల ప్రాణాలకు భద్రత ఇవ్వలేకపోతే ప్రభుత్వం,పోలీసులు ఏం చేస్తున్నారు?"అని ప్రశ్నించారు.మియాపూర్ లో పట్టపగలు దొంగతనాలు,కేపీహెచ్‌బీ కాలనీలో కత్తులు పట్టుకుని ఇళ్లలోకి వెళ్లి దాడులు జరగడం వంటి ఘటనలు ప్రజల్లో తీవ్ర భయాందోళనలు సృష్టిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.మరింత ప్రమాదకరంగా హైదరాబాద్‌లో యువతలో డ్రగ్స్,గంజాయి వినియోగం పెరుగుతోందని, మత్తులో తూగుతున్న వారు రోడ్లపై తిరుగుతూ సమాజాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు."ఈ డ్రగ్ మాఫియాపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. యువతకు భయం పెట్టాలి. కఠిన చట్టాలు అమలు చేసి, ఇలాంటి వారికి తక్షణం శిక్షలు విధించకపోతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుంది"అని హెచ్చరించారు.అలాగే,గత పది సంవత్సరాలలో క్రైమ్ రేట్ ఏ విధంగా ఉందో, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలోని 20 నెలల్లో క్రైమ్ పరిస్థితి ఎలా ఉందో పోల్చి చెప్పాలని పోలీసులను సవాలు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు భద్రత,శాంతిభద్రతలు బలంగా ఉన్నాయని, అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపు తప్పిందని మండిపడ్డారు.

## ఆంధ్రప్రదేశ్ లో కుండపోతగా వర్షాలు.. జలదిగ్భందంలో పొలాలు

**విజయవాడ, ఆగస్టు19:**ఆంధ్రప్రదేశ్‌లో అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.దీని ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగిపోయాయి.గ్రామాలు,పట్టణాల్లోని అనేక లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.ఈ వర్షాల వల్ల వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది.పంటపొలాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి,అనేక పంటలు నీట మునిగి పోయాయి.అలాగే వాగులు,వంకలు ఉప్పొంగి ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ప్రజలకు సహాయం అందించేందుకు అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యవసర సేవలను అందించడానికి హెల్ప్‌లైన్ వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం,ఈ రోజు వాయుగుండం తీరం దాటనుంది.ఇది దక్షిణ కోస్తా,ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశం ఉందని అంచనా.ఈ వాయుగుండం కారణంగా ఇవాళ, రేపు కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి, పంటపొలాలు నీటిలో మునిగాయి, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.




## నటుడు ధర్మా మహేశ్ పై కట్నం వేధింపుల కేసు నమోదు

**టాలీవుడ్, ఆగస్టు19:**స్త్రీలు అంటే ఏ రంగంలోనైనా ఆమెను ఒక విలాసవస్తువుగా భావించే అనాగరిక భావజాలం నుంచి మనం ఇంకా బయటకు రాలేదనిపిస్తుంది.మహిళలు అంతరిక్షంలో వెళ్తున్నా,యుద్ధంలో పాల్గొని పోరాడుతున్నా,విమానాలను నడుపుతున్నా తన కెరీర్ జీవితంలో ఎంత ఎదిగినా పెళ్లి దగ్గరకు వచ్చేసరికి వరకట్నం దాహానికి బలికావాల్సిందేనా! ఇదంతా ఎందుకు చెబుతున్నారని అనుకుంటున్నారా? సెలబ్రిటీలు అయినా, సామాన్యులైనా కాస్త డబ్బు,పేరు వస్తే ఇక వారిని అదుపు చేయడం కష్టమే. నీతిగా బతకాల్సింది పోయి, దారితప్పి అన్యాయంగా జీవించేవారిని చట్టానికే అప్పగించాలి. సరిగ్గా ఇదే చేసింది హీరో ధర్మ మహేష్ భార్య గౌతమి. సినిమాల్లో హీరో కానీ, రియల్ లైఫ్ లో మాత్రం కట్టుకున్న భార్యకే విలన్ గా మారాడు.స్టేటస్ పెరిగేసరికి విలన్గా మారిన కట్నం ధర్మా మహేశ్ ధర్మా మహేశ్ సిందూరం,డ్రింక్ సాయి చిత్రాల్లో కథానాయకుడిగా నటించాడు. అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నారంటూ మవాశ్,అతని కుటుంబ సభ్యులపై భార్య గౌతమి మహిళా పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరకట్నం వేధింపులకు సంబంధించి గతంలో ధర్మ మహేష్కు పోలీసులు కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు.ధర్మా మహేశ్ కు 2013లో సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ గౌతమి (31)తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారగా 2019లో వీరు పెళ్లి చేసుకున్నారు. వీరికి ఓ కుమారుడు కూడా ఉన్నాడు. గౌతమితో పాటు ఆమె తండ్రి అందించిన ఆర్థిక సహకారంతో ఇద్దరు కలిసి ఓ హోటల్ ఫ్రాంచైజీ వ్యాపారాన్ని ప్రారంభించారు. కాగా ఈ మధ్యకాలంలో సినిమా అవకాశాలు పెరగడంతో జల్సాలకు అలవాటు పడిన ధర్మా మహేశ్, యువతులతో తిరుగుతూ భార్యను వేధింపులకు గురి చేయసాగాడు. దీంతో విసుగు చెందిన భార్య గౌతమి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం ఇతనిపై పలు సెక్షన్లను నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరి ధర్మా మహేశ్ పై ఎలాంటి చర్యలు తీసుకోనున్నారో చూడాలి.

## ఎడుపాయలలో మంజీరా నది ఉప్పొంగింది.

**మెదక్, ఆగస్టు19:** మెదక్ జిల్లాలోని ఎడుపాయల శ్రీ వనదుర్గా భవాని ఆలయం వద్ద మంజీరా నది ఉప్పొంగింది. సింగూర్ ప్రాజెక్ట్ నుంచి ఐదు గేట్లు ఎత్తివేయడంతో సెకనుకు 40,000 క్యూసెక్కుల వరద నీరు ప్రవహించింది.ఈ నీరు ఆలయగర్భ గుడిలోకి చేరింది.దర్శనం నిలిపివేత - పూజలు కొనసాగుతున్నాయి.భక్తుల కోసం ఆలయంలో దర్శనాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. అయితే పురోహితులు దేవతలను రాజగోపురం వద్ద ప్రతిష్టించి ప్రతిరోజూ జరుగుతున్న పూజా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.ప్రజలు ఆకర్షితులవుతున్న అద్భుత దృశ్యం ఎడుపాయల వద్ద మంజీరా నది ప్రవాహం అద్భుతంగా మారడంతో చాలా మంది అక్కడికి చేరుకుని వీక్షిస్తున్నారు.డ్రోన్ కెమెరాలతో తీసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## ఎన్టీఆర్ కుమారుడు జయకృష్ణ భార్య పద్మజ కన్నుమూత

**హైదరాబాద్, ఆగస్టు19:** నందమూరి కుటుంబం లో విషాదం చోటుచేసుకుంది.దివంగత ముఖ్య మంత్రి,గొప్పనటుడు ఎన్.టి.రామారావు కుమారుడు నందమూరి జయకృష్ణ భార్య పద్మజ ఈ ఉదయం మరణించారు.హైదరాబాద్ లోని ఫిలింనగర్‌లో ఉన్నవారి ఇంట్లో ఆమెతుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు,బీజేపీ నేత దగ్గుబాటి పురందేశ్వరి భర్త, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పద్మజ సోదరి.ఆమె మరణ వార్తతో నందమూరి,దగ్గుబాటి కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.హైదరాబాద్ కి బయలుదేరిన చంద్రబాబుపద్మజ మరణ వార్త తెలిసి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతివ్యక్తం చేశారు.జయకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి, పద్మజభౌతికకాయానికి నివాళులు అర్పించడానికి వారు అమరావతి నుంచి హైదరాబాద్ వెళ్లనున్నారు.ఈవార్త తెలుసుకున్న నందమూరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒక్కొక్కరుగా జయకృష్ణ ఇంటికి చేరుకుని పద్మజ పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు.ఈ మరణంతో నందమూరి కుటుంబంలో విషాద వాతావరణం నెలకొంది.

## ప్రముఖ నటుడు అచ్యుత్ పోత్దార్ కన్నుమూత



**బాలీవుడ్, ఆగస్టు19:**3 ఇడియట్స్ చిత్రంలో అరే కెహనా క్యా చాహతే హో? అనే ఒక్క డైలాగ్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటుడు అచ్యుత్ పోత్దార్ (91) సోమవారం కన్నుమూశారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన,థానేలోని జూపిటర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కుటుంబ సభ్యులు ఆయన మరణానికి గల కచ్చితమైన కారణాలను ఇంకా వెల్లడించలేదు.నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానం నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన కెరీర్‌లో అచ్యుత్ పోత్దార్ హిందీ,మరాఠీ భాషల్లో కలిపి 125కు పైగా చిత్రాల్లో నటించారు.లగే రహో మున్నా భాయ్,దబాంగ్ 2,హమ్ సాత్ సాత్ హైన్,రాజూ బన్ గయా జెంటిల్‌మ్యాన్,పరిణీత వంటి విజయవంతమైన చిత్రాల్లో ఆయన పోషించిన పాత్రలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.వెండితెరపైనే కాకుండా భారత్ ఏక్ ఖోజ్,వాగ్లే కీ దునియా వంటి టీవీ సీరియళ్లలోనూ ఆయన తన ప్రతిభను ప్రదర్శించారు.



